ముస్లిం మైనార్టీలకు టికెట్లు ఇవ్వాలి

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన సలావుద్దీన్, నాయకులు

కడప అర్బన్: రాష్ట్రంలో పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ముస్లిం మైనార్టీలకు 10 శాతం టికెట్లు కేటాయించాలని ఎపి ముషాయికిన్ బోర్డు అధ్యక్షులు హజరత్ జకావుల్లా హుసేని, ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ బుఖారి, అధికార ప్రతినిధి సయ్యద్ సలావుద్దీన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు నజీర్ అహమ్మద్ కోరారు. బుధవారం హైదరాబాదులో ఎపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రరాజును కలిసిశారు. అదిష్టాంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతులకు న్యాయం చేయలేని సిఎం జగన్



మహిళలతో మాట్లాడతున్న లోకేష్

- గండికోట, రాజోలి నిర్వాసితులకు న్యాయం చేస్తాం
- తాగు, సాగునీటికి శాశ్వత పరిష్కారం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్/పెద్దముడియం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలోనే రైతులకు న్యాయం చేయకపోతే రాష్ట్రంలోని రైతులకు ఏం న్యాయం చేస్తారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనే విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను ఆదుకుంటామని పేర్కొన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 109వ రోజుకు చేరుకుంది. బుధవారం వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడియం మండలంలోని సుద్దపల్లె విడిది కేంద్రం నుంచి జంగాలపల్లె, జె.కొట్టాలపల్లె, ఉప్పలూరు, బలపనూరు క్రాస్, ఎన్.కొట్టాలపల్లె మీదుగా పెద్దపసుపుల విడిది కేంద్రం వరకూ పాదయాత్ర సాగుగింది. ఆయా ప్రాంతాల్లో గండికోట ముంపువాసులు, రాజోలి ఆనకట్ట బాధితులు, రైతులతో మాటామంతి, ముఖాముఖి, సమావేశాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా పలు చోట్ల లోకేష్ మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు రైతుల రాజ్యం వస్తుందని చెప్పి అధికారంలోకి వచ్చాక రైతుల ఆత్మహత్యలు అధికంగా జరిగాయన్నారు. మోసపూరిత వాగ్దానాలు, నెరవేర్చలేని హామీలు ఇచ్చారన్నారు. తాము అధికారం కోసం అబద్ధం చెప్పి మోసం చేయలేమన్నారు. ఇంత వరకు గండికోట ముంపు వాసులకు నిజమైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందుకుండా ఉంటే వారికి అధికారంలోకి వచ్చాక కచ్చితంగా అందజేస్తామన్నారు. రాజోలి ప్రాజెక్టు బాధితులు అడిగిన ప్యాకేజీని నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి తెలియజేస్తానన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలలో యుద్ధ ప్రాతిపదికన అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి ఇంటికీ నీటి కొళాయిలను అందిస్తామన్నారు. రెండు దశాబ్దాలుగా రాయలసీమలో తాగు, సాగు నీరు సమస్య ఉందని దానికి శాశ్వత పరిష్కారం ఈ ప్రభుత్వం చేయలేదన్నారు. ఇది కచ్చితంగా వైసిపి ప్రభుత్వ వైఫల్యమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గోదావరి కృష్ణా నదులను అనుసంధానం ద్వారా తాగు, సాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. రాజోలి ప్రాజెక్టు బాధితులు, రైతులు, గండికోట ప్రాజెక్టు ముంపువాసులు తమ సమస్యలను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి లోకేష్ దృష్టికి తెచ్చారు. తమ నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తెలుసుకొని టిడిపి ప్రభుత్వం రాగానే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రాజోలి బాధితులు 20 లక్షలు పరిహారం ఇవ్వాలని కోరారు. గండికోట ముంపు బాధితులు జగన్ ఇచ్చిన హామీ ఇంతవరకు అమలుకాలేదు దానిని పెంచి ఇవ్వాలని, ముంపు కాలనీలలో మౌలిక సదుపాయాలు సరిగ్గాలేవని, పూర్వపు పంచాయతీలను ఏర్పాటు చేసి అభివద్ధి చేయాలని కోరారు. పాదయాత్రలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నతోట మల్లికార్జున, రైతులు, ముంపు బాధితులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు విద్యా దీవెన వరం : జెసి

ప్రజాశక్తి - కడప

విద్యా దీవెన పథకం ద్వారా పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు చేస్తున్న ప్రభుత్వం వారి తల్లిదండ్రుల కలలను కూడా సాకారం చేస్తోందని జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభ నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా 2022- 23 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండవ విడత జగనన్న విద్యా దీవెన లబ్ధి మొత్తాన్ని ల్యాప్ టాప్ బటన్ నొక్కి అర్హులయిన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ విసి హాలు నుండి జెసి గణేష్ కుమార్ తోపాటు ఎపి ఈఐడి డైరెక్టర్ బి. నాగ మల్లిక, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జయప్రకాష్, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ఈడీలు డాక్టర్ హెచ్.వెంకట సుబ్బయ్య, డాక్టర్ వి.బ్రహ్మయ్య హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండవ విడతగా జిల్లాలోని 38,808 మంది విద్యార్థులకు మంజూరయిన జగనన్న విద్యా దీవెన లబ్ధి మొత్తం రూ.35,54,89,160ల మెగా చెక్కును విద్యార్థులు, వారి తల్లులకు గౌరవ అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారితో జేసీ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. నిరుపేద విద్యార్థులకు సైతం ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పించినందుకు లబ్ధి పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. జగనన్న విద్యా దీవెన అనే పథకం రాష్ట్రంలో ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం అందుకుని చదువుపై ఏకాగ్రతతో భవిష్యత్ లక్ష్యం పైపు అడుగులేయాని వారు ఆకాంక్షించారు. అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి విద్యా సంబంధిత సంక్షేమ పథకాల ఫలాలు అందలన్నదే ముఖ్యమంత్రి. లక్ష్యమని జగనన్న విద్యా దీవెన లబ్ధి పొందడంలో ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఎదురయితే సంబంధిత సంక్షేమ శాఖల జిల్లా అధికారికి తెలియచేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న జెసి గణేష్ కుమార్

బీడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్

ప్రజాశక్తి-కడప అర్బన్

బీడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద బీడీ కాలనీలలో మాసాపేట, నకాష్, సాయి పేట, అగాడ, వక్కల పేట ప్రాంతాలలో బీడీ కార్మికుల స్థితిగతులను తెలుకునేందుకు పర్యటించారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు, ఇబ్బందులను కార్మికులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీలు చుట్టే వారికి ఆ వాసనతో టిబి క్యాన్సరు వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. కిడ్నీలు చెడిపోయి తక్కువ వయసులోనే అనారోగ్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుటుంబాలలో చిన్న గదులలో నివసిస్తూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు కూర్చొని బీడీలు చుట్టడం వలన వెన్నపూస అరిగిపోయి బాధపడుతున్నారని తెలిపారు. బీడీ కార్మికులకు అందుబాటులో ఈఎస్‌ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు వర్తించలేదని విమర్శ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి తక్షణం బీడీ కార్మికులను ఆదుకోవాలని తెలిపారు. సిఎం సొంత జిల్లాలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న బాధలు అంతా ఇంతా కాదని విమర్శించారు. జిల్లాలో కమలాపురం, కడప, కొన్ని ప్రాంతాలలో బీడీలు చుట్టి జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు. తక్షణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, నాయకులు జమీల, ఉదయ్, షంషాద్ పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

శ్రామిక జనపక్షపాతి 'కేతు'

కేతు భౌతికయానికి నివాళులర్పిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి - కడప అర్బన్

అభ్యుదయ సాహిత్యం కోసం అవిశ్రాంతంగా కషిచేసిన శ్రామిక జనపక్షపాతి కేతు విశ్వనాథరెడ్డి మరణం పార్టీకి తీరని లోటు సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. బుధవారం స్థానిక సింగపూర్ టౌన్‌షిప్‌లోని కేతు విశ్వనాథరెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కేతు విశ్వనాథరెడ్డి ఇక లేరంటే నమ్మశక్యంగా లేదన్నారు. తెలుగు లెక్చరర్‌గా పనిచేశారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని చెప్పారు. మాజీ ఎంపీ ఎద్దుల ఈశ్వరరెడ్డి, ఎన్.శివరామరెడ్డి, జె.వెంకటరామిరెడ్డి లాంటి రాజకీయదు రంధరులతోపాటు. గజ్జెల మల్లారెడ్డి, వైసిపి రెడ్డి లాంటి సాహిత్యవేత్తలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవారి పేర్కొన్నారు. పార్టీ యెడల అకుంఠిత గౌరవభావం కలిగి ఉడేవారి చెప్పారు. 'కడప గ్రామాలు నామాలు' పేరుతో పరిశోధన చేశారని తెలిపారు. కథలకు వన్నె తెచ్చారన్నారు. అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షునిగా అభ్యుదయ సాహిత్యం కోసం, శ్రామిక జనం కోసం, కరువు పీడిత రాయలసీమ ప్రాంత సమస్యలపై సాహితీ పోరాటం నడిపారన్నారు. సాహిత్యంలో పరిశోధనలు ప్రోత్సహిస్తూ ఎంతోమంది భావి భారత కవులను తీర్చిదిద్దారన్నారు. కేంద్ర సాహిత్య అవార్డు పొందిన మన కేతు విశ్వనాథరెడ్డి మరణం ఇటు సాహితీ లోకానికి కమ్యూనిస్టు పార్టీకి తీరంలోటని వారి మతికి సంతాపాన్ని కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, నగర కార్యదర్శి వెంకటశివ, వేణుగోపాల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'కేతు'కు సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు నివాళి

భారతీయ సాహిత్యంలో తెలుగు కథను ఉన్నత శిఖరానికి చేర్చిన కథకుడు కేతు విశ్వనాథరెడ్డి అని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. కేతు విశ్వనాథరెడ్డి భౌతికకాయాన్ని దర్శించి పూలమావేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ సాహితీ స్రవంతికి ప్రారంభం నుంచి తోడ్పాటునందించారని పేర్కొన్నారు. సాహిత్య ప్రస్థానం మాసపత్రికలో అనేక కథలు, వ్యాసాలు అందించారని చెప్పారు. కథా సాహిత్యంలో ఆయన చిరస్మరణీయమైన కృషి చేశారని తెలిపారు. పరిశోధనుడుగా, పాఠ్యపుస్తక రచయితగా తెలుగుభాష సాహిత్యాలున్నంత వరకు ఆయనను తెలుగుజాతి మరచిపోదన్నారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని, ఆయన కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తున్నామని చెప్పారు. సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ ప్రసాద్ పాల్గొన్నారు.

కేతు విశ్వనాథరెడ్డి మరణం బాధాకరం

కడప: కేతు విశ్వనాథ్‌రెడ్డి మరణష్టం బాధాకరమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ అన్నారు. కేతుకు ఆయన నివాళు లర్పించారు. ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటన్నారు. రాయలసీమ ఓ గొప్ప సాహితీవేత్తను కోల్పోయిందన్నారు.

దిశా చట్టంపై అవగాహన అవసరం : మెప్మా పీడీ

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న మెప్మా పీడీ సురేష్‌రెడ్డి

మహిళలు దిశా చట్టం గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి అన్నారు. యువజన సర్వీసుల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో బుధవారం నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో మహిళల అక్రమ రవాణా, దిశ యాప్, సైబర్ క్రైమ్‌పై అవగాహన కారక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు దిశా చట్టం గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని, ఈ చట్టం ద్వారా మహిళలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మిదేవి, దిశా వన్‌స్టాప్ సెంటర్ కౌన్సిలర్ సునీత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్ని చట్టాలొచ్చినా ఇప్పటికీ చాలా దేశాల్లో మనుషుల అక్రమ రవాణా సాగుతూనే ఉందన్నారు. వివిధ దేశాల్లో మనుషుల అక్రమ రవాణా బాధితుల సంఖ్య లక్షల్లోనే ఉంటుంది అని తెలిపారు. మహిళలు, చిన్నారులు ఎక్కువగా బాధితులుగా ఉన్నారు. వెట్టిచాకిరీ, లైంగిక అవసరాల కోసం పురుషులు, మహిళలు, చిన్నారులను అక్రమ రవాణా చేస్తూనే ఉన్నారని అన్నారు. మహిళలు ఇటువంటి వాటి గురించి అవగాహనా కలిగి జాగ్రతలు తీసుకోవలసిన అవసరం వుందని కోరారు. స్టెప్ సిఇఒ సి.సాయి గ్రేస్ మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నాయి, వీటి చట్టాల గురించి మహిళలకు అవగాహనా కల్పించడం ఎంతైనా అవసరమన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు దాదాపు 210 మందితో పాటు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఎమ్‌డి ఇంతియాజ్ అహ్మద్, మేనేజర్ సుబ్బరామిరెడ్డి, స్టెప్, మేనేజర్ వి.వి. సుబ్బరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎపి ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్‌గా సుదర్శన్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్‌గా సీనియర్ న్యాయవాది, కడప జిల్లా గాలివీడుకు చెందిన జల్లా సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. బుధవారం విజయవాడలోని డిఒపి కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయన స్వగ్రామం గాలివీడు మండలం. గత 25 సంవత్సరాలుగా కడప జిల్లా కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఈయన సివిల్, క్రిమినల్ కేసులు వాదించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్ర హైకోర్టు ఆమోదంతో రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలోని అన్ని కోర్టులఁలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అసిస్టెంట్ ప్రాసిక్యూటర్స్, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, వారి సిబ్బంది సురేశ్‌రెడ్డి పరిధిలోకి వస్తారు. రాష్ట్ర ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్‌గా జల్లా సురేష్‌రెడ్డి నియామకం పట్ల కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలోని, రాష్ట్రంలోని న్యాయవాదులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈయన నియామకం కడప, అన్నమయ్య రెండు జిల్లాలకు గర్వకారణంగా ఉందని న్యాయవాదులు కొనియాడారు. సుదర్శన్‌రెడ్డికి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వయం ఉపాధిపై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - కడప

కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్‌లో 30 రోజులపాటు, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్ కోర్సులో 30 రోజులపాటు ఉచితంగా ఇస్తున్న శిక్షణను గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. 18-45 సంవత్సరాలలోపు వయసు గల నిరుద్యోగ మహిళలు ఉచిత శిక్షణ పొందేందుకు అర్హులని తెలిపారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి చింతకొమ్మదిన్నె

మహిళా సంఘాలను బలోపేతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ నాయక్ పేర్కొన్నారు, బుధవారం మండలంలోని మండల సమాఖ్య కార్యాలయంలో డిఆర్‌డిఎ సిబ్బందితో సమావేశాన్ని ఎపిఎం వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ నాయక్ మాట్లాడుతూ మండలంలో 737 సంఘాల గాను 658 సంఘాలు ఏ గ్రేడ్‌లో ఉండి జిల్లాలో మొదటి స్థానంలో ఉండడం సంతోషదాయకమన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలు, ఉన్నతి రుణాలు, సిఐఎఫ్ రుణాలు 100 శాతం కంటే ఎక్కువ ఇవ్వడంతో పాటు 100 శాతం రికవరీ చేయడం శుభ పరిణామన్నారు. ఇదే తరహాలో జగనన్న తోడు రుణాలు ఇప్పించాలని, హౌసింగ్ లబ్ధిదారులతో ఇంటి నిర్మాణం పూర్తి చేయించాలని, రైస్ కార్డు కలిగిన ప్రతి మహిళను సంఘంలో చేర్పించాలని, రుణాలు పొందిన ప్రతి మహిళతో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా ప్రోత్సహించాలని, అంగనవాడీ పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు, మహిళా సంఘాల ద్వారా పాలసరఫరా చేయించాలని సిబ్బందికి సూచించారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- చింతకొమ్మదిన్నె

స్థానిక శాఖ గ్రంథాలయంలో అధికారి ఇబ్రహీం ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనం, నీతి కథలు చెప్పడం, విద్యార్థులచే కథలు చెప్పించడం, మ్యూజిక్ చైర్స్, చదరంగం ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాల గురించి ఆయన పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల టౌన్: పోరుమామిళ్లలోని గ్రంథాలయంలో జరుగుచున్న సమ్మర్ క్యాంప్‌లో సీనియర్ సిటిజెన్ కొండా ప్రసాద్‌రెడ్డి బుధవారం విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్‌లో శిక్షణ ఇచ్చారు. పేపర్లతో పడవ, పాము, కిరీటం, టోపీలు, డ్రస్సులు తదితర వస్తువులను సులభంగా ఎలా తయారు చేయాలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. పలువస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. మిమిక్రి చేసి విద్యార్థులకు అలరించారు. ఈ కార్యక్రమలలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. విద్యార్థులు కూడా కొన్ని మోడల్స్ తయారు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, గ్రంథాలయ అధికారి పి. ఆఫ్రిది పాఠకులు లక్ష్మి నారాయణ, మోక్షిత, మహీన్, అయిమన్, నసీమున్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చెన్నూరు

స్థానిక మైనార్టీ కాలనీలో ఉన్న షేక్ మహబూబ్ బాషా అనారోగ్యం కారణంగా ఇంటి వద్దనే మృతి చెందారు. ఈ విషయాన్ని మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎండి వారిస్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్‌రెడ్డికి తెలియజేయగా ఆయన సహృదయంతో స్పందించి పోచంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కమలాపురం మైనారిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్వర్‌బాషా, సచివాలయ కన్వీనర్ అబ్దుల్ రబ్, హస్రత్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న వైసిపి నాయకులు

బుగ్గవంకపై వంతెనలు నిర్మించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజల సౌకర్యార్థం బుగ్గవంకపై రెండు బ్రిడ్జిలు నిర్మించాలని వక్తలు డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. టిడిపి, సిపిఎం, సిపిఐ,బిఎస్‌పి, లోక్ సత్తా, కాంగ్రెస్ పార్టీల, ప్రజల సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు హరిప్రసాద్, లక్ష్మిరెడ్డి, ఓబులేసు, సావంత్ సుధాకర్, మగ్బుల్ బాష ప్రసంగించారు. బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని పేర్కొన్నారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.

పాఠశాలల ప్రారంభం నాటికి పనులు పూర్తిచేయాలి

నగర పాలక కమిషనర్ ప్రవీణ్ చంద్

ప్రజాశక్తి - కడప అర్బన్

పాఠశాల ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ ప్రవీణ్ చంద్ ఆదేశించారు. బుధవారం నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్, గాండ్లవీధి పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ మొదటి వారానికి తరగతి గదులను విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్య నారాయణరావు, 9వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జీ కిరణ్, 8వ డివిజన్ వైసిపి నాయకులు సింధు, ప్రధానోపాధ్యాయులు నాగమణి, యాస్మిన్ బేగం, ఎఇ స్వరూప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కడప డిఎస్‌పిని కలిసిన అప్జల్‌ఖాన్

ప్రజాశక్తి - కడప

కడప నూతన డిఎస్‌పి ఎండి షరీఫ్‌ను బుధవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కడపలో శాంతి పద్ధతులను పరిరక్షించాలని కోరారు.

తెలుగు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కడప: ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెన్ట్ తెలుగు సొసైటీ సేవలను ప్రవాసీలు సద్వినియోగం చేసుకోవాలని ఎపిఎన్ఆర్‌టిఎస్ డైరెక్టర్ బి.హెచ్.ఇలియాస్ అన్నారు. బుధవారం కువైట్‌లోని సాల్మియా ప్రాంతంలో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో ఎపిఎన్ఆర్‌టిఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్ నేతృత్వంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని తెలిపారు. కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితులలో ప్రజలను అన్ని విధాల ఆదుకన్నామన్నారు. కార్యక్రమంలో వైసిపి కువైట్ కో-కన్వీనర్లు గోవిందు నాగరాజు, నరసారెడ్డి, సొసైటీ సభ్యులు న్యామతుల్లా, లక్కీ ఆజిస్, షామిర్, ఖాదర్, అక్బర్, యూసుఫ్, మహమ్మద్ సలీమ్, ఇంతియాజ్, జాహిద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇలియాస్

డికెటి, చుక్కల భూముల ఆక్రమణ : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న బాలదాసు

వైసిపి పాలనలో దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు చెందిన డికెటి భూములు, చుక్కల భూములను ఆ పార్టీ నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు విమర్శించారు. బుధవారం నగరంలోని మానవ హక్కుల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక భూ ఆక్రమణలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. పాత రెవెన్యూ అడంగల్ లో పొందుపరిచి ఆన్‌లైన్ చేసి వైసిపి నాయకులకు అక్రమంగా కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. ఇసుక, ఎర్రచందనం, మద్యంపై వచ్చే అక్రమ సంపాదన సరిపోదన్నట్లు భూములను సైతం దోపిడికి గురి చేయడం దుర్మార్గమన్నారు. పేద వాడి ఉసురుతగిలి జగన్ పతనమయ్యే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. సమావేశంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కొప్పర్తి వెంకటరమణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు వెంకటనాథ, రమణ, జిలాని బాష పాల్గొన్నారు.

ఎఎస్‌పిగా మాసుంబాష బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అదనపు ఎస్‌పిగా షేక్ మాసుంబాష బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కడప డిఎస్‌పిగా పని చేశారు. పదోన్నతిపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎఎస్‌పిగా బాధ్యతలు చేపట్టారు.

నేడు డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ

కడప: విద్యుత్ వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక విద్యుత్ భవన్ నుండి డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఎస్ఇ ఎస్.రమణ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే 08562-242457 నంబర్కు ఫోన్ ద్వారా తమ ఇంటి వద్ద నుంచే తెలియజేసి సమస్యలు పరిష్కరించువాలన్నారు.

98 డిఎస్‌సి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా 1998 డిఎస్‌సి క్వాలిఫైడ్ అభ్యర్థులందరికి ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు చంద్రమౌళి, సహాయ కార్యదర్శి అంకన్న కోరారు. బుధవారం ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎం.వి.రామచంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కొందరికే ఇవ్వడం దారుణమని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎంఎల్‌సి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళతామని హామీ ఇచ్చారు.

జర్నలిస్టులకు ఇంటి పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఒంటిమిట్ట జర్నలిస్టులకు ఇంటి పట్టాలను బుధవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పంపిణీ చేశారు. ఒంటిమిట్ట రెవెన్యూ గ్రామం సర్వేనెంబర్ 2049లో 28 మంది జర్నలిస్టులకు 1.5 సెంట్లు చొప్పున అనుబంధ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ జర్నలిస్టు కాలనీకి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, వైసిపి నాయకులు వెంకట్‌రెడ్డి, బొడ్డె వెంకటరమణ, మాధవరం సర్పంచ్ పన్నెల చంద్ర శేషారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు, సిఐ పురుషోత్తం రాజు, ఒంటిమిట్ట పోలీసులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

జాతీయ భాషలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

గ్రంథాలయ శాఖ నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మర్ క్యాంపులో భాగంగా బుధవారం పట్టణంలోని గ్రంథాలయంలో పిల్లలకు విశ్రాంత ఉపాధ్యాయుడు జగన్నాథం జాతీయ భాషల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ భాషలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కృష్ణచైతన్య, ఉపాధ్యాయురాలు లక్ష్మి, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఉమాదేవి, పాఠకులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులు

శ్వాస ఆగినా.. చూపు శాశ్వతం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

నేత్రదానం చేయడం వల్ల శ్వాస ఆగిపోయినా.. చూపు శాశ్వతం అని అమృత హస్తం సేవాసమితి నేత్రనిధి అధ్యక్షులు రాజు తెలిపారు. పట్టణానికి చెందిన గోపన పల్లి రెడ్డెమ్మ (92) మంగళవారం రాత్రి హఠాన్మరణంతో ఆమె కుమారులు సుబ్రమణ్యం నేత్రదానానికి అంగీకరిస్తూ రాజుకు సమాచారమిచ్చారు. నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ వెంటనే మృతురాలి ఇంటికెళ్లి ఆమె పార్థివదేహం నుంచి కార్నియాలను సేకరించి, హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సభ్యులు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

కార్నియాలను అందిస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు

పేద విద్యార్థులకు విద్య దూరం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి ప్రభుత్వంలో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. స్థానికంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీల్లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జిఒ 77 జారీ చేయడం గర్హనీయమన్నారు. ఈ జిఒ వల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, కాపు విద్యార్థులు పోస్టు గ్రాడ్యుయేషన్ విద్య దూరమవుతుందన్నారు. జిఒ 77ను ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి కోరారు.

వృత్తిదారుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

ప్రజాశక్తి - మైలవరం

కుదేలవుతున్న చేతి వృత్తిదారుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మ రించి నవరత్నాల పేరుతో అన్యాయం చేస్తోందని వృత్తిదారుల సంఘాల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ వీరనాల శివ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఐబిలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 70 లక్షల మంది చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వేలాది సొసైటీలను ఒక కలం పోటుతో రద్దు చేసి 56 కార్పొరేషన్ల ద్వారా 139 కులాల వృత్తుల వారిని , బిసిలను అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలు బూటకమన్నారు. బిసి సబ్‌ప్లాన్ పేరుతో గత రెండు బడ్జెట్లల్లో రూ.35 వేల కోట్ల కేటాయించినా, అది ఏమాత్రం ఉపయోగపడలేదన్నారు. బిసి సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కలిగించకుండా వృత్తిదారులకు అన్యాయం చేస్తోందన్నారు. చేనేత కార్మికసంఘం నాయకుడు సంజీవరాయుడు, మత్స్య కార్మిక సంఘ నాయ కులు రమేష్, రజక వృత్తిదారుల సంఘం ప్రసాద్, శివ హనుమంత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీరనాల శివనారాయణ

లోకేష్‌ను కలిసిన టిడిపి అధికార ప్రతినిధి

చాపాడు : జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడియం మండలంలోని శుద్ధపల్లి గ్రామం వద్ద బుధవారం టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కడప పార్లమెంటరీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మునిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 109 రోజులపాటు పలు జిల్లాల్లో పాదయాత్ర జయప్రదంగా ముగించుకొని కడప జిల్లాలో అడుగుపెట్టిన సందర్భంగా సంఘీభావం తెలిపామన్నారు. యువ నాయకులు లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రకు అన్ని వర్గాల మద్దతు లభిస్తోందన్నారు. జిల్లాలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

క్రైం కార్నర్

అంతర్రాష్ట్ర ఘరానా దొంగ అరెస్టు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరులోని కొన్ని దుకాణాల్లో దొంగతనానికి పాల్పడిన అంతరాష్ట్ర ఘరానా దొంగను మైదుకూరు పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో అర్బన్ సిఐ చలపతి, ఎస్ఐ ఘనమద్దిలేటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా వైఎస్ నగర్‌కు చెందిన కుమార్ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించామన్నారు. ఇతనిపై అనేక జిల్లాల్లో 47 కేసులు నమోదయ్యాయని తెలిపారు. మైదుకూరులో వరుస దొంగతనాలతో అప్రమత్తమై నిఘా ఉంచి చాకచక్యంగా పట్టుకున్నామన్నారు. ఇతని వద్ద నుంచి రూ.48 వేల విలువ చేసే రెండు సెల్‌ఫోన్లు, బ్లూటూత్, రూ.4వేల నగదు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిఐ అభినందించారు. దొంగను రిమాండ్‌కు తరలించారు.

వివరాలు వెల్లడిస్తున్న అర్బన్ సిఐ చలపతి

ఘర్షణ : రెండు గ్రూపులపై కేసులు నమోదు

- దుష్ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానికంగా మంగళవారం నగరిగుట్టలో జరిగిన సంఘటనపై దుష్ప్రచారాలు చేస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అర్బన్ సిఐ రాజు హెచ్చరించారు. పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరుల సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినోద్ అనే వ్యక్తి రత్నాకర్ అనే వ్యక్తికి ఏడేళ్ల క్రితం రూ.20వేలు ఇచ్చాడు. ఈ డబ్బులను అడిగినందుకు వినోద్, విజయ్‌కుమార్ మంగళవారం రత్నాకర్ ఇంటికి వెళ్లారన్నారు. అక్కడ మాట మాట పెరిగి ఇరువుడి మధ్య ఘర్షణ చోటు చేసుకుందన్నారు. ముఖ్యంగా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అసత్య ప్రచారాలు చేస్తే శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారవుతారని తెలిపారు. ఎవరైనా ఇలా అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఐ హుస్సేన్, ఎఎస్ఐ స్వామి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అర్బన్ సిఐ రాజు

ఆశాజనకంగా మొక్కజొన్న

- రైతుల్లో ఆందోళన కలిగిస్తున్న పక్షుల దాడి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మొక్కజొన్న పంట ఈ ఏడాది ఆశాజనకంగా కనిపిస్తోంది. ప్రస్తుతం జొన్న పంట కంకి దశలో ఉండడంతో పక్షుల బెడద తీవ్రంగా ఉందని రైతుల్లో ఆందోళన నెలకొంది. పులివెందుల నియోజకవర్గంలో 283 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసినట్లు తెలుస్తోంది. రామచిలుకలు పాల గింజ సమయం నుంచి విత్తనం గట్టిపడే వరకు ఎక్కువ నష్టం కలుగచేస్తాయి. వీటి ఉధృతి ఉదయం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, సాయంకాలం 4 గంటల నుంచి చీకటి పడే వరకు ఉంటుందని రైతులు తెలిపారు. పాల కండెలను పక్కనున్న ఆకులతో కప్పడం, శబ్దాలు, అరుపులతో, టపాసులు పేల్చడం ద్వారా పక్షులు పొలంలోకి రాకుండా రైతులు జాగ్రత్తగా పడుతున్నారు. ప్రతినిత్యం ఉదయం, సాయంత్రం పొలాల్లోకి వెళ్లి పక్షులు రాకుండా తగు చర్యలు చేపడుతున్నారు. ఇది కష్టతరంగా ఉందని రైతులు పేర్కొంటున్నారు. వర్షాలు పడితే నష్టపోతామని రైతుల్లో ఆందోళన నెలకొంది.

సాగులో ఉన్న మొక్కజొన్న పంట

పలు కార్యాలయాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మైలవరం

గ్రామాల అభివృద్ధిలో భాగంగా మండలంలోని వద్దిరాలలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆర్ఓ ప్లాంట్‌ను బుధవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసం సచివాలయాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకా లను సద్వినియోగం చేసుకోవడంలో సచివాలయం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీ ధరకే పంపిణీ చేయడంలోనూ, పండిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఉప యోగప డుతుందన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం దన్నవాడ గ్రామానికి చెందిన ఎద్దుల ఎల్లమ్మకు నాలుగు లక్షల 80 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి చేరెడ్డి సావిత్రమ్మ, చరిత బిల్డర్స్ అధినేత చెన్నకేశవరెడ్డి, జెడ్పిటిసి మహాలక్ష్మి, రామాంజనేయులు యాదవ్, ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, వైసిపి నాయకులు వినయ్‌కుమార్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

స్వచ్ఛ ఎర్రగుంట్లకు ప్రజలు సహకరించాలి

కార్యక్రమంలో కమిషనర్, మెప్మా ఆర్‌పిలు

ఎర్రగుంట్ల : స్వచ్ఛ ఎర్రగుంట్లకు స్థానికులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ సూచించారు. మున్సిపల్ కార్యాలయ పరిధిలో బుధవారం ఏర్పాటు చేసిన 'మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షహర్' కార్యక్రమ ప్రారంభోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. మున్సిపల్ వాహనానికి అందించాలని సూచించారు. మున్సిపాలిటీ అందించిన డస్ట్ బిన్‌లో తడిచెత్త, పొడిచెత్తలుగా వేరు చేసి వాహనాలకు అందించాలన్నారు. ఇళ్లలో ఉపయోగించని వస్తువులు ఏవైనా ఉంటే వాటిని మునిసిపల్ వాహనాలకు ఇస్తే.. వాటిని తిరిగి ఉపయోగములోకి మార్చి పేద ప్రజలకు ఇచ్చేలా ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మహిళకు తమ ఇంటి పరిసర ప్రాంతంలో అపరిశుభ్ర వాతావరణం లేకుండా మెప్మా ఆర్‌పిలు సూచనలు ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో శానిటేరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, మెప్మా సిఒలు వసంత్‌రెడ్డి, విమల, ఆర్‌పిలు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

అధిక టోకెన్ ఫీజు వసూలు అరికట్టాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని ప్రయివేట్ హాస్పిటల్స్‌లో జరుగుతున్న దారుణాలు అరికట్టాలని సిఐటియు కమిటీ నాయకుడు దాసరి విజయ్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు చుట్టుపక్కల గ్రామాల నుంచి నిత్యం అనేకమంది పలు అనారోగ్య సమస్యలతో ప్రయివేట్ హాస్పిటల్స్‌కు వస్తూంటారన్నారు. పగటి పూట టోకెన్ ఫీజు ఒకలా, రాత్రివేళ ఒకలా రోగుల నుంచి వసూలు చేస్తున్నారన్నారు. వేసవికాలం కావడంతో కూలి పనులకు వెళ్లి ఏదో ఆరోగ్య సమస్యతో హాస్పిటల్‌కు వెళితే రూ.2000కు పైగా అయిపోతుందన్నారు. మరికొన్ని హాస్పిటల్స్ వారు సాధారణ కాన్పు అయ్యే అవకాశం ఉన్నా, ఆపరేషన్ చేయాలని వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. కొన్ని ప్రయివేట్ హాస్పిటల్లో సీనియర్ స్టాఫ్‌నర్స్‌లకు అదనంగా రూ.4000 నుంచి రూ.5000 వరకు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక ఇతర పనులు చేసే సిబ్బందికి కూడా డబ్బులు ఇవ్వాల్సి వస్తోందన్నారు. వీటిపై జిల్లాలో ఉన్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు జిల్లా నాయకత్వంతో హాస్పిటల్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు దాసన్న, నరేంద్ర, దస్తగిరి, దివాకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

వెలుగులోకి కొండిశెట్టిపల్లె గ్రామం : బొమ్మిశెట్టి

చాపాడు : మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లెకు దక్షిణం వైపు కొండశెట్టిపల్లెను వెలుగులోకి తెచ్చినట్లు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ బుధవారం తెలిపారు. ప్రస్తుతం కొండిశెట్టిపల్లె గ్రామం కనుమరుగైపోయినట్లు ఆయన తెలిపారు. సుమారు 1950లో ఈ గ్రామంలో 12 ఇళ్ల ఉండేవని పేర్కొన్నారు. కొండిశెట్టిపల్లె గ్రామస్తులు తిప్పిరెడ్డిపల్లెకు వలస వచ్చినట్లు వివరించారు. తిప్పిరెడ్డిపల్లెలో నివాసం ఉండే సిద్దయ్య వంశం ఆ ఊరి పేరు మీదనే తమకు ఇంటిపేరు వచ్చినట్లు ప్రస్తుత తిప్పిరెడ్డి పల్లె వాసి కొండిశెట్టి పెద్ద సిద్దయ్య చెప్పినట్లు రమేష్ తెలిపారు. ఈ ఊరి విషయమై తిప్పిరెడ్డిపల్లెవాసి ఆకుల నడిపి సుబ్బరాయుడు ద్వారా తెలుసుకొని అక్కడికి వెళ్లి పరిశోధించగా, ఆ కాలంనాటి ఒక ఇంటిలోని పెద్ద రోలు ఇప్పటికీ సాక్ష్యంగా ఉందన్నారు. పెద్దతరం కట్టుబడి ఆదిరెడ్డిపల్లె వసంతరావు కొండిశెట్టిపల్లె ఉండేదని ధ్రువీకరించినట్లు చరిత్రకారుడు తెలిపారు.

కొండిశెట్టిపల్లెలో ఓ ఇంటిలోని రోలు

అరటి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది : ఓఎస్‌డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల డివిజన్ పరిధిలో ఆదివారం కురిసిన గాలివాన బీభత్సానికి దెబ్బతిన్న అరటి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు భారీ వర్షం, ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి నివేదిక అందించాలని ఉద్యానశాఖ అధికారులకు సోమవారమే ఆదేశించినట్లు తెలిపారు. దీంతోపాటు దెబ్బతిన్న అరటి తోటలను ఉద్యానశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి వెలమవారిపల్లె, వై.కొత్తపల్లె గ్రామాల్లో సోమవారం పరిశీలించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రాథమికంగా నియోజకవర్గంలో 26 గ్రామాల్లో 1049 మంది రైతులకు చెందిన 957 హెక్టార్లలో అరటి పంట నష్టం జరిగిందని ఉద్యానశాఖ అధికారులు ప్రాథమికంగా నిర్ధారణ కూడా చేపట్టారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పంట నష్టం లెక్కింపు జరుగుతోందన్నారు. ఈ నివేదిక వచ్చిన వెంటనే ప్రభుత్వానికి అందజేసి పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకొంటుందని ఓఎస్‌డి తెలిపారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

జమ్మలమడుగు : ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తే ప్రాణదానంతో సమానమని మై హెల్ప్ యు ఫౌండేషన్ మోరే లక్ష్మన్‌రావు తెలిపారు. బుధవారం జమ్మల మడుగులోని క్యాంబెల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టంగుటూరు పార్వతి అనే మహిళకు ఎబి పాజిటివ్ రక్తం అవసరం కాగా, వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మన్‌రావుని సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి డి.చంద్‌బాషా ద్వారా రక్తదానం చేయించారు. రక్తదాతకు మహిళ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మోరే లక్ష్మణ్ రావు, శివ సాయినాథ్, సుబహాన్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

NOTIFICATION

NOTIFICATION FOR APPOINTMENT OF SENIOR RESIDENT SPECIALISTS IN CLINICAL/NON-CLINICAL BRANCHES (MEDICAL POST GRADUATE DEGREE CANDIDATES DM/MCH/MD/MS/DNB/MDS) POSTING AT GOVERNMENT MEDICAL COLLEGE/GOVERNMENT GENERAL HOSPITAL, KADAPA.
(AS per the RC.NO. 1899452/ME/SR/2022-2023, Dated: 22.05.2023 of the Director of Medical Education A.P. Vijayawada)

Walk-in-Interview on 26.05.2023.

The eligible candidates can download the application form from the, Kadapa website www. kadapa.ap.gov.in to submit filled applications to this office by in person before 10.00 A.M. on 26.05.2023 along with enclosures. They must submit 3sets of attested educational (4th to 10th Study Certificates), Registration certificates of UG/PG/ Super specialty Degree, Marks list of UG /PG / Super specialty Degree along with the filled application form at the time of counseling, will be verified originals.

Dated: 23.05.2023.

Principal,
Govt.Medical College,
KADAPA.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
Insolvency Petition No. 28 /2023

Yamanari Ganga Raju, S/o Y. Sekhar, aged about 32 years, Hindu, residing at D.No.9 / 140-10-28, Saipeta, Kadapa City.
...Petitioner

Versus

1. J. Siva Sankaraiah S/o Subbaiah, Aged about 54 years, Hindu, Business, residing of D.No.4/ 799, Nagarajupeta, Kadapa City.
2. Ulavala Kulai Reddy S/o Subba Reddy, aged about 50 years, Hindu, Business, residing at D.No.17/ 103, Kapu Street, Kottala palli, Rajupalem (M), Kadapa Dist.
3. Notta Veera Bhaskar Reddy S/ o Veera Reddy, aged 45 years, Hindu, Residing at Pagidala palli, Rajupalem (M), Kadapa Dist.
4. Nagi Reddy S/o Narayana Reddy, age 45 years, Hindu, Business, residing at Arakata Vemula, Rajupalem (M), Kadapa Dist.
5. Gona Sudhakar Reddy S/ o Subba Reddy, age 40 years, Hindu, Residing at D.No.2 / 4-A, Kottala palli, Rajupalem (M), Kadapa Dist.
6. Sivarama Subba Reddy S/ o Rama Subba Reddy, age 45 years, Hindu, RTA Agent, residing at Pagidalapalli, Rajupalem (M), Kadapa Dist.
7. L. Ravi Chandra Reddy S/o L. Vasudeva Reddy, age 45 years, Hindu, contractor, residing at Pagidalapalli, Rajupalem (M), Kadapa Dist.
8. Galipothu Mosha S/ o Deva Sahayam, age 40 years, residing at Rajoli, Rajupalem (M) , Kadapa Dist.
9. Eshak S/ o Janpal, age 40 years, residing at Rajoli, Rajupalem (M), Kadapa Dist.
10. Ungarala Vijaya Kumar S/o U. Venkata ramana, aged 34 years, Hindu, Pvt. Employee, Residing at N.G.O. Colony, near Apsara Circle, Kadapa city.
11. G. Rama Mohan Reddy, S/o Venkatrami Reddy, aged 37 years, Residing at Vengalayapalli, Rajupalem (M), Kadapa Dist.

...Respondents

NOTICE

పిటిషనరు తన యొక్క బాకీలను తీర్చలేక తనను ఇన్‌సాల్‌వెంట్‌గా డిక్లేర్ చేయమని పై కోర్టులో ఇన్‌సాల్‌వెంట్ పిటిషన్ నెం.28/2023 ను పై తెలిపిన రెస్పాండెంట్స్‌పైన దాఖలు చేసియున్నారు. సదరు కేసు 26.06.2023న వాయిదాగా వుంటూ వున్నది. కావున పైన తెలిపిన రెస్పాండెంట్స్‌కు ఏవైన ఆక్షేపణలు వున్న యెడల 26.06.2023వ తేదీన ఉదయం 10.30గం॥లకు పై తెలిపిన కోర్టులో హాజరు కావలయును. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడును.

ఎమ్.చక్రపాణి రాజు,
అడ్వకేట్,
కడప.

తహాశీల్దార్‌కు వినతిపత్రమిస్తున్న సిపిఎం నాయకులు

ఇంటింటికీ రేషన్ పంపిణీ చేయాలి

- సిపిఎం ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠంలో రెండు నెలలుగా చౌకబియ్యం పంపిణీ సక్రమంగా జరగడంలేదని, అధికారులు తగుచర్యలు తీసుకోవాలని సిపిఎం మండలశాఖ కార్యదర్శి సాన గోవింద్ ఆధ్వర్యంలో బుధవారం తహాశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఇంటింటికి రేషన్ బియ్యాన్ని వాహనం ద్వారా పంపిణీ చేస్తుందని మారుమూల ప్రాంతాల్లో ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మఠం పరిసర ప్రాంతాల్లో రెండు నెలలుగా వాహనం ద్వారా చౌకదుకాణం వస్తువులను పంపిణీ చేయడంలేదని తెలిపారు. కొత్త బస్వాపురం, కొత్త ఓబులరాజుపల్లి, వీరభద్రపురం, సుగాలితండా, పోలేరమ్మ నగర్, వీరబ్రహ్మేంద్ర నగర్, గంగిరెడ్డిపల్లె, ప్రాంతాల వారు నరసన్నపల్లెకు వెళ్లి రేషన్ బియ్యాన్ని తెచ్చుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతాలు నరసన్నపల్లెకు దూరంగా ఉండడం ఓ కారణ మన్నారు. తక్షణం సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపి ఎం మండల కమిటీ సభ్యులు అజయ్, రాహుల్, భాస్కర్, అరవింద్ పాల్గొన్నారు.

విద్య నేర్పిన గురువులతో పూర్వ విద్యార్థులు

లక్ష్మీపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని లక్ష్మీపేట పాఠశాలలో 1990-91లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సాంబశివారెడ్డి మాట్లాడుతూ తమ వద్ద చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం, ప్రస్తుతం వారిని చూస్తే ఎంతో సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన విద్యార్థులను చూడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరిశర్మ, స్కూల్ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, పూర్వ ఉపాధ్యాయులు పుల్లారెడ్డి, సుబ్బరాయుడు, పూర్వ విద్యార్థులు రాజ కొండారెడ్డి, రమణయ్య, చంద్రఓబుల్‌రెడ్డి, రామలింగారెడ్డి, సుబ్బరామిరెడ్డి, అంకిరెడ్డి, రమణారెడ్డి, వెంకట సుబ్బయ్య, మహేశ్వర్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, వరదారెడ్డి పాల్గొన్నారు.

కంటి చూపు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు

కంటి చూపు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆప్తాల్మిక్ అధికారి కెజె రఘురామిరెడ్డి అన్నారు. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం టిబి రోడ్డు-1 సచివాలయంలో వృద్ధులకు కంటిపరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్లు అవసరమైన వారిని జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు. అద్దాలు అవసరమైన వారికి ప్రభుత్వానికి రెఫర్ చేశారు. వృద్ధాప్యంలో కంటి చూపుపట్ల తీసుకోవాల్సిన జాగ్రతల గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందించే వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి సునీల్‌కుమార్, వార్డు అడ్మిన్ సునీల్‌కుమార్‌రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎంవి సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యదర్శులు రెబక, జ్యోతి, మల్లీశ్వరమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
Insolvency Petition No. 21 /2023

Bhumi Reddy Swarna Latha, W/o Late Vijaya Vardhan Reddy, aged about 48 years, Hindu, residing at D.No . 1-1-210, Gopi Vihar Street, Pulivendula town, Kadapa District. **...Petitioner**

Versus

1. Annavaram Kumari W/o Jayachandra Reddy, aged about 50 years, Hindu, Housewife, residing at near Hi-tech Computers, Pulivendula, Kadapa Dist.
2. Y. Venu Gopal S/ o Gopal, aged 45 years, Hindu, Residing at Venu Oil extract mill, Gopi Vihar Street, Pulivendula, Kadapa District.
3. Chandra Sekhar Reddy S/ o Sekhar Reddy, age 45 years, Hindu, residing at Ankalamma Guduru, Simhadripuram Mandal, Pulivendula, Kadapa Dist.
4. Naru Vijaya D/ o Kanthamma, age 47 years, Hindu, Residing at Nagirgutta, Pulivendula, Kadapa District.
5. Lalitha W/ o Mohan Reddy, age 48 years, Hindu, residing at near Saraswathi Vidya Mandir, Parnapalli road, Pulivendula, Kadapa Dist.
6. Seelam Ankalagari Pushpalatha W/ o Seelam Ramesh, age 40 years, Hindu, residing at Chinnanna rooms road, Pulivendula, Kadapa Dist.
7. Nallagari Anuradha W/ o N. Bhaskar Reddy, age 42 years, Hindu, residing at S.S.R. line, Nagirigutta, Pulivendula, Kadapa Dist.
8. Nagamani D/o Nagaraju, age 30 years, Hindu, residing at D.No. 1-1-210, Gopi Vihar Street, Pulivendula, Kadapa Dist.
9. K. Vimala W/ o K. Hanumanth Reddy, age 55 years, Hindu, residing at Vijaya homes, Pulivendula, Kadapa Dist.
10. Chilakala Rasoolamma W/o C.Ibrahim, aged about 60 years, Muslim , residing Opp. Lakshmi Hall, MRF showroom building, Pulivendula, Kadapa Dist.
11. B. Vijaya Bharathi W/ o Purushotham Reddy, aged 48 years, Hindu, Residing at Gopi Vihar Street, Pulivendula, Kadapa Dist.
12. Dr. Palle Kondaiah S/ o Chennakesavulu, aged 65 years, Hindu, Residing at Aurabindo School line, Pulivendula, Kadapa Dist.
13. Puccha Ujwal Reddy S/ o P. Vara Prasad Reddy, aged 40 years, Hindu, Residing at Mythri Layout, near Narayana college, Pulivendula, Kadapa Dist.
14. Penjuri Narayana S/o P.Narasimhaiah, aged 50 years, Hindu, Residing at beside Current Office, Pulivendula, Kadapa Dist.
15. Varun Auto Finance Ltd., Rep. by Sree Ramulu, residing at Venkata Sai complex, Bypass road, Pulivendula, Kadapa Dist.
16. Juturu Naresh S/ o Ganesh, aged 45 years, Hindu, Residing at D.No .3-3-225, Raja Reddy Street, Pulivendula, Kadapa Dist.
17. Gurunath S/ o Madhu, aged 45 years, Hindu, Residing at Hindustan Uniliver limited dealer, Pulivendula, Kadapa Dist.
18. Rami Reddy S/ o Gopal Reddy, aged 50 years, Hindu, Residing at Ramanjaneya cloth stores, D.No .2-1-262, Kadapa road, Opp. R.T.C. Bustand, Yerraguntla, Kadapa Dist.
19. Sree Lakshmi Sreenivasa textiles, Rep. by its Manager, D.No. 115, Sree Vivekananda cloth market, Proddutur , Kadapa Dist.
20. S. Kamalnath Reddy S/ o S. Lakshmi Narayana Reddy, Aged 39 years, Hindu, residing at D.No.7 / 45, High School Street, Simhadripuram , Kadapa Dist.
21. Mukunda Reddy S/ o Hari Krishna Reddy, aged about45 years, Hindu, Residing at Mythri Layout, Pulivendula town, Kadapa Dist.
22. Dharimisetty Babu, S/ o Muni Kumar, aged about 43 years, residing at Mythri Layout, Pulivendula town, Kadapa District.
23. Vundela Sasikanth Reddy S/ o V. Gangi Reddy, aged about 30 years, Hindu, residing at beside Pradeep Eye Hospital, Pulivendula, Kadapa District.
24. Putluru Eswar Reddy S/ o Samba Siva Reddy, aged 42 years, Hindu, Residing at beside Narayana college, Pulivendula, Kadapa Dist.
25. Gutty Punipal Reddy S/ o G. Prabhakar Reddy, aged 33 years, residing at GPR constructions, beside Nayak Hospital, Pulivendula, Kadapa Dist.

...Respondents

NOTICE

పిటిషనరు తన యొక్క బాకీలను తీర్చలేక తనను ఇన్‌సాల్‌వెంట్‌గా డిక్లేర్ చేయమని పై కోర్టులో ఇన్‌సాల్‌వెంట్ పిటిషన్ నెం.21/2023 ను పై తెలిపిన రెస్పాండెంట్స్‌పైన దాఖలు చేసియున్నారు. సదరు కేసు 23.06.2023న వాయిదాగా వుంటూ వున్నది. కావున పైన తెలిపిన రెస్పాండెంట్స్‌కు ఏవైన ఆక్షేపణలు వున్న యెడల 23.06.2023వ తేదీన ఉదయం 10.30గం॥లకు పై తెలిపిన కోర్టులో హాజరు కావలయును. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడును.

ఎమ్.చక్రపాణి రాజు, అడ్వకేట్, కడప.